# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 20-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 124 పేజీలు:6 వెల: రూ.1/-


## అగ్నిప్రమాదం ఘటనపై హోంమంత్రి మహమూద్ అలీ

హైదరాబాద్, జనవరి 19: సికింద్రాబాద్ పరిధిలోని రాంగోపాల్‌పేట డెక్కన్ స్టోర్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న హోంమంత్రి మహమూద్ అలీ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంటలార్పేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులు, రసాయనాల వల్లే మంటల ఉధృతి ఎక్కువగా ఉందని, ప్రస్తుతానికి 80శాతం మంటలు తగ్గుముఖం పట్టాయన్నారు.

మంటలు మరో గంట వరకు అదుపులోకి వస్తాయని పేర్కొన్నారు. అగ్నిప్రమాదంలో ఎవరూ చనిపోలేదని, ఇద్దరి ఆచూకీ మాత్రం తెలియడం లేదన్నారు. మంటలు వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మంటలు తగ్గిన తర్వాత ఘటనపై విచారణ జరిపిస్తామన్నారు. భవిష్యత్తులో ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదంలో కాలనీ వాసులు నష్టపోతే ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. భవన యజమానిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రపంచరికార్డు సాధించేలా కంటి వెలుగు కార్యక్రమమం - సి.ఎస్ శాంతి కుమారి



హైదరాబాద్, జనవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:: నేటి నుండి దాదాపు వంద రోజుల పాటు కొనసాగే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రపంచరికార్డు సాధించేలా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. హైదరాబాద్ లిబర్టీ ఏవీ కాలేజ్ లో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణను సి.ఎస్ శాంతి కుమారి నేడు ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం. రిజ్వి, జీహెచ్ ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ , ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మొహంతి తదితర ఉన్నతాధికారులతో కలసి కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, 2018 లో నిర్వహించిన తొలివిడత కంటి వెలుగు కార్యక్రమంలో దాదాపు 1.57 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 45 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసి ప్రపంచ రికార్డు సాధించడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న లాంఛనంగా ప్రారంభించిన ప్రస్తుత కంటి వెలుగు కార్యక్రమంలో తొలివిడత రికార్డుని అధిగమించి సరికొత్త రికార్డు సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుత కంటి వెలుగును సమర్ధవంతంగా నిర్వహించడానికి 15000 మంది వైద్య, ఆరోగ్య సిబ్బంది తోకూడిన 1500 బృందాలు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 12,768 శిబిరాలు, పట్టణ ప్రాంతాల్లో 3,788 శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో ప్రత్యేక సాఫ్ట్ వర్ సహాయంతో నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన వారికి అక్కడికక్కడే రీడింగ్ అద్దాలను అందచేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నిర్ధారిత ప్రాంతాల్లో నేడు కంటి వైద్య పరీక్షలు ప్రారంభమయ్యాయని శాంతి కుమారి పేర్కొన్నారు.

## ఖమ్మం సభ జాతీయ రాజకీయాల్లో మార్పులకు నాంది : బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్, జనవరి 19: ఖమ్మంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) ఆవిర్భావ సభ సూపర్ డూపర్ హిట్ అయ్యిందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కిరణ్ కుమార్‌తో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. ఖమ్మం చరిత్రలోనే అత్యంత భారీసభ నిర్వహించినట్లు చెప్పారు. ఈ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సభను విజయవంతం చేసిన అందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమకు మార్గనిర్దేశం చేసిన మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'ఖమ్మంలో బీఆర్ఎస్ మొదటి సభ విజయవంతమైంది. లౌకిక శక్తులు ఒకే వేదికపైకి వచ్చాయి. ఖమ్మం జిల్లాకు నిధుల వరద పారించిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఖమ్మం అభివృద్ధికి గుమ్మంలా మారింది. కాంగ్రెస్‌ను ఓడించడానికి సుపారీలు అవసరం లేదు.. వాళ్ల నేతలే చాలు. సభ ఫ్లాప్ అయ్యిందని అంటున్న బండి సంజయ్.. కంటి వెలుగు పథకంలో కంటి పరీక్షలు చేయించుకుంటే మంచిది. లేదంటే మేమే ఓ టీంను పంపిస్తాం. సభతో దేశ రాజకీయాలే కాదు ఖమ్మం రాజకీయాలు కూడా మారుతాయి' అని పువ్వాడ అన్నారు.

ఖమ్మం సభ ఆరంభం మాత్రమే అని ఎమ్మెల్సీ, రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఇది మరిచిపోలేని సభ అని, కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించిన సభ అని చెప్పారు. 2001లో కరీంనగర్‌లో నిర్వహించిన సభ తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసినట్టు.. ఖమ్మం సభ జాతీయ రాజకీయాల్లో మార్పులకు నాంది కానుందన్నారు. ప్రగతి శీల శక్తుల కలయికకు ఖమ్మం సభ బాటలు వేసిందని పేర్కొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..అదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 19:రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక ఆరోగ్య పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని వెంగళ రావు నగర్ మధురానగర్ కమిటీ హాల్, ఖైరతాబాద్ నియోజక వర్గ పరిధిలోని బంజారాహిల్స్ లో గల గౌరీశంకర్ కాలనీలో కంటి వెలుగును ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ' ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ కార్యక్రమం తలపెట్టినా ప్రజలకు మేలు జరిగేలా ఉంటాయి. అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా కంటి వెలుగు దేశంలోనే గొప్పదని' అన్నారు. ఈ కార్యక్రమం కోసం రూ. 250 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. నగరంలోని 91 వార్డులలో 115 కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,



కళ్ళద్దాలు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్ లు కూడా ఉచితంగా చేస్తారని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో కంటి పరీక్షలకు, చికిత్సలకు ఖర్చు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, ఎమ్మెల్యే గోపీనాథ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, కార్పొరేటర్లు దేదీప్య రావు, కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పరిశ్రమలు, గోదాంలపై చర్యలు : మంత్రి తలసాని



అనుమతి లేని పరిశ్రమలు, గోదాంలపై చర్యలు : మంత్రి తలసాని ၊నగరంలోని అనుమతి లేని పరిశ్రమలు, గోదాంలపై చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లో డెక్కన్ స్టోర్స్‌లో ఉదయం 11.30 గంటల ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అగ్నిమాపక సిబ్బంది నాలుగు గంటలుగా మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. అగ్నిప్రమాదం ఘటనలో ఇప్పటి వరకు ఎవరూ గాయపడలేదని చెప్పారు. భవనంపై చిక్కుకున్న ఐదుగురిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కాపాడారని, దుకాణంలో ఇద్దరు చిక్కుకొని ఉన్నట్లు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నారని, మరో రెండు గంటల్లో అదుపులోకి తీసుకువస్తారన్నారు. చుట్ట పక్కల ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదన్న మంత్రి.. ఇండ్ల మధ్య గోదాములు, పరిశ్రమలు ఉండడం దురదృష్టకరమన్నారు. వీటితో ప్రజల ప్రాణాలకు ముప్పు వస్తోందన్నారు. నగరంలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రభుత్వం చర్యలు చేపడితే 25వేల దుకాణాలు ఖాళీ చేయించాల్సి ఉంటుందని వెల్లడించారు. భారీ స్థాంఖలో దుకాణాలు తరలిస్తే వ్యాపారులు ఆందోళన చేపడుతారన్న మంత్రి.. ఆందోళనలు చేస్తారని భయపడి ఊరుకులేది లేదన్నారు. అక్రమ గోదాంలు, పరిశ్రమలు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జనావాసాల మధ్య అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన గోదాంలు తదితర వాటిపై స్పెషల్ డ్రైవ్ చేపడతామన్నారు.

## విధులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలి: కలెక్టర్



ఖమ్మం, జనవరి 19(నేటినిజం ప్రతినిధి): సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో శాఖలకు కేటాయించిన కార్యాలయాల్లో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో శాఖల కార్యాలయాలను సందర్శించి. అధికారులు, సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పూర్తిస్థాయిలో సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో విధులు నిర్వర్తించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విధులకు ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఖజానా కార్యాయంలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలించి నిర్వహణకు జిల్లా ఖజానా శాఖ అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ ఎన్. మదుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా ఖజానా శాఖ అధికారి సత్యనారాయణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మదన్ గోపాల్, సహాయ కోశాధికారి విజయకుమార్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో డబ్ల్యూహెచ్‌వో ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ హబ్: మంత్రి కేటీఆర్



హైదరాబాద్, జనవరి 19: ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. మంత్రి కేటీఆర్‌ను సీఎన్‌బీసీ-టీవీ18 ఎడిటర్ షరీన్ భాన్ ఇంటర్వ్యూ చేశారు. ఆ సమయంలో ఆ ఎడిటర్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. తెలంగాణ సర్కార్ అనునిత్యం మౌలిక సదుపాయాల కల్పన కోసం పెట్టుబడులు ఆకర్షిస్తోందన్నారు. దీని వల్ల ఉద్యోగాలు పెరుగుతాయన్నారు. కరోనా మహమ్మారి వల్ల వైద్య రంగంలో ఉన్న లోపాలు ప్రపంచవ్యాప్తంగా కనిపించాయని, కరోనా తీవ్రంగా ఉన్న సమయంలో తమ దగ్గర కావాల్సినన్ని వెంటిలేటర్లు లేవని న్యూయార్క్ గవర్నర్ అన్నారని, ఆ పరిస్థితుల్ని అంచనా వేస్తే, లైఫ్ సైన్సెస్‌కు పెద్దపీట వేయాలన్న ఆలోచన కలిగిందన్నారు. మూడో వంతు వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అవుతున్నాయన్నారు. తెలంగాణలోనే 40 శాతం ఫార్మసీ ఉత్పత్తులు జరుగుతున్నాయన్నారు. కరోనా ఒక్కటే కాదు, ఇతర మహమ్మారులు ఏవి వచ్చినా వాటిని ఎదుర్కొనే రీతిలో వ్యాక్సిన్లు కావాలన్న నిర్ణయం చేశామన్నారు. ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ల ఉత్పత్తి అంశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థను సంప్రదించామని, దాని గురించి వాళ్లు కూడా ఆసక్తి ప్రదర్శించారని, త్వరలోనే తెలంగాణలో ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్ హబ్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబోతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : స్పీకర్ పోచారం

కామారెడ్డి, జనవరి 19 (నేటి నిజం ప్రతినిధి): ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. బాన్సువాడ లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజల కంటి సమస్యల నివారణకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తుందని పేర్కొన్నారు. కంటి చూపు లేని జీవితం అంధకారమని తెలిపారు.

మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం మంచి ఫలితాలను అందించిందని వివరించారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 300 కోట్లు కేటాయించిందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో మొత్తం 44 కంటి వెలుగు వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలు అందిస్తారు.కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

## ప్రజలు కోరిన చోట కంటివెలుగు శిబిరాలు: మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, జనవరి 19: ప్రతిఒక్కరికి కంటి పరీక్షలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రజలు కోరిన చోట శిబిరాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అవసరమైన కళ్లద్దాలను ఏఎన్ఎంలు ఇంటికే తెచ్చి ఇస్తారని చెప్పారు. కంటివెలుగు రెండో విడుత ప్రారంభోత్సవం సందర్భంగా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన పథకాలను ప్రశంసించారన్నారు. హైదరాబాద్ అమీర్‌పేటలోని వివేకానందా కమ్యూనిటీహాల్‌లో కంటివెలుగు శిబిరాన్ని మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి పథకం దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నాయని చెప్పారు. మన పథకాలను అనేక




రాష్ట్రాలు, కేంద్రం అనుసరిస్తున్నాయని చెప్పారు. కంటివెలుగును పంజాబ్, ఢిల్లీలో అమలు చేస్తామనడం తెలంగాణకు గర్వకారణమని వెల్లడించారు.

నేటినుంచి రెండో విడుత కంటివెలుగు ప్రారంభమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16,533 కేంద్రాల్లో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం 1500 బృందాలను ఏర్పాటు చేశామని, ఒక్కో టీమ్‌లో 8 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. వంద రోజుల్లో కోటిన్నర మందికి పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని వెల్లడించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు అందజేస్తామన్నారు. జీహెచ్ఎంసీ, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంటకు టీమ్‌లను పంపిస్తామన్నారు. ప్రెస్‌క్లబ్‌లో కూడా కంటివెలుగు కార్యక్రమం చేపడుతామని తెలిపారు. కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

కంటిచూపు కోసం ఇంతటి భారీ కార్యక్రమం ఎవరూ చేపట్టలేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రజల కోసం సీఎం కేసీఆర్ మహత్తర కార్యక్రమం ప్రారంభించారన్నారు.

### చరిత్రలో నేటినిజం



కం॥ రామము నీ బాణమ్ము గుచును
కామము నన్నట్టి వాని కౌశలము గుచున్
ప్రేమకు రక్షణ నాసన
క్షేమము నరిపించె భవు - "డజిత్ దోవల్"పై !!

( జనవరి 20 అజిత్‌దోవల్ జననం...)



-రాధశ్రీ

సెల్:9494481210


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


## సీఎం కేసీఆర్ కు జర్నలిస్టుల కృతజ్ఞతలు

### -ఇళ్ల స్థలాలు కేటాయింపు పట్ల ఆకుతోట ఆదినారాయణ హర్షం



ఖమ్మం, జనవరి 19 (నేటినిజం ప్రతినిధి): ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని ఖమ్మం భారీ బహిరంగ సభలో ప్రకటించడం పట్ల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, రజనీకాంత్ లు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నెల రోజుల్లోనే ప్రభుత్వ స్థలం ఉంటే ప్రభుత్వ స్థలంలోనే, లేకుంటే ప్రైవేటు భూమిని సేకరించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందివ్వాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లకు సీఎం ఆదేశించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఇటీవల ఖమ్మం ఉమ్మడి జిల్లాల టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) మహాసభ ఎస్ఆర్ గార్డెన్ లో జరిగాయని, ఈ మహాసభలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారని, జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తానని, ముందుగా ఖమ్మం నుంచి ప్రారంభించి, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేయించి రోల్ మోడల్ గా నిలుస్తానని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. మంత్రి అజయ్ కుమార్ ఇచ్చిన హామీకి అనుగుణంగా ముఖ్యమంత్రితో మాట్లాడి సీఎం చేత కూడా భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇస్తూ సహచర మంత్రులకు, అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ నెల రోజుల్లోనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం సంతోషదాయకమన్నారు.జర్నలిస్టుల పక్షాన తమ యూనియన్ నిలబడి, దశలవారి ఆందోళనల, విజ్ఞప్తుల ఫలితంగా జర్నలిస్టుల కల నెరవేరబోతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం పట్ల సీఎం కేసీఆర్ కు జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంలో నడుస్తోన్న రాష్ట్రం :చంద్ర బాబు

అమరావతి జనవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం రాష్ట్రంలో నడుస్తోందని సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డని టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం జగన్ చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పు ఎవరు కట్టాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో రూ. 2 వేల నోట్లు కనిపించడంలేదన్నారు. ఓట్ల కొనుగోలుకు అన్ని రూ.2 వేల నోట్లను జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్లో దాస్తున్నారని ఆరోపించారు. పేదల రక్తాన్ని కూడా జలగలా తాగేస్తున్నారని ఎన్టీఆర్ సిద్ధాంతాలను జయప్రదం చేయాలంటే సైకో పాలన పోవాలని సైకిల్ పాలన రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. నాడు ప్రజా వేదిక కొట్టి.. నేడు ప్రజల కొంపలు కొల్ల గొడుతున్నారని.. 5 కోట్ల ప్రజలు సైకోపై పోరాడాల్సిన తరుణమిదని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పనిచేయటమే ఆయనకు నిజమైన నివాళి అని ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం భువనేశ్వరి బాలకృష్ణ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు.రాష్ట్రంలో ఉత్తమ పాలనకు సృష్టికర్త ఎన్టీఆర్ అయితే.. ఉత్తమ విధ్వంస కారుడు జగన్మోహన్ రెడ్డని చంద్రబాబు దుయ్యబట్టారు. తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు భావితరాల భవిష్యత్తు కోసం ఎన్టీఆర్ తపించారన్నారు.నేడు బాధ్యత లేని విధ్వంసకారుడు జగన్ ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల భావితరాల భవిష్యత్తు కూడా గోదావరి పాలైందని మండిపడ్డారు. ఎన్టీఆర్ ఇచ్చిన ఆత్మగౌరవానికి ఆత్మ విశ్వాసం జోడించి ముందుకెళ్తే ప్రపంచాన్ని జయించే శక్తి మన సొంతమని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుపై నమ్మకం పోయిన తాజా పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలన్నారు.పోలీసులు ఉద్దేశపూర్వకంగా వ్యవహరించిన నిర్లక్ష్యం కారణంగానే కందుకూరు గుంటూరులలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. గుంటూరులో పంపిణీ సక్రమంగా జరగకుండా చావులు చూడాలన్న రీతిలో పోలీసులే కానుకలు విసిరేశారన్నారు. మఫ్టీలో ఉన్న పోలీసులే కొన్ని కానుకలు విసిరేసి జనం ఎగబడేలా చేసిన వీడియోలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఓటమి భయంతోనే అధికారపార్టీ పోలీసుల ద్వారా చావు కుట్రలు పన్ని జీవో నెంబర్ 1 తీసుకొచ్చిందని విమర్శలు గుప్పించారు.

# ఏపీలో ఇద్దరు ఉన్నతాధికారులకు జైలు శిక్ష విధించిన హైకోర్టు

అమరావతి జనవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఉద్యోగుల సర్వీస్ అంశాలకు సంబంధించిన కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయలేదని ఆక్షేపిస్తూ ఇద్దరు ఉన్నతాధికారులకు జైలు శిక్ష విధిస్తూ ఏపీ హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. తక్షణమే ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అంశాలకు సంబంధించి విషయమై ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల మధ్య జరిగిన వాదోపవాదాల తరువాత ఉద్యోగులకు అనుకూలంగా తీర్పునిచ్చింది.ఈ తీర్పును అమలు చేయకపోవడంతో బుధవారం ఏపీ హైకోర్టులో మళ్లీ వాదనలు జరిగాయి. ఇదివరకే ఇచ్చిన కోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. తీర్పును అమలు చేయని కారణంగా ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్, ఇంటర్ బోర్డు కమిషనర్ రామకృష్ణకు నెలరోజుల పాటు జైలుశిక్ష, రూ. 2వేలు జరిమానా విధిస్తూ తాజాగా తీర్పునిచ్చింది. ఇద్దరు అధికారులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఏపీ హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

# లక్షల కోట్ల సహజ సంపద ఈ దేశ ప్రజల సొత్తు: సీఎం కేసీఆర్



ఖమ్మం జనవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) ;ఖమ్మం సభలో సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. " రాజకీయాలు జరుగుతుంటాయి. గెలుపు ఓటములు సహజం. కానీ భారత దేశం , భారత సమాజం లక్ష్యం ఏంటి.. భారతదేశం తన లక్ష్యాన్ని కోల్పోయిందా.. దారి తప్పిందా.. బిత్తరపోయి గత్తర పడుతుందా.. ఏం జరుగుతా ఉంది ఈ దేశంలో.. ఈ విషయం మీద నా అంతరాత్మ అనేక రకాలుగా కలిచి వేస్తా ఉంది. అందరూ సీరియస్‌గా ఆలోచించాలి" అని పిలుపునిచ్చారు.దేశంలో ఎవరిని అడుక్కునే అవసరం లేనటువంటి, ఏ ప్రపంచ బ్యాంకు తీసుకునే అవసరం లేనటువంటి .. ఏ అమెరికా కాళ్లు మొక్కాల్సిన అవసరం లేనటువంటి.. ఏ విదేశీయుల సహాయం అవసరం లేనటువంటి.. సహజ సంపద ఈ దేశ ప్రజల సొత్తు అని కేసీఆర్ అన్నారు. దేశంలో లక్షల కోట్ల కోట్ల ఆస్తి ఉందని, ఇదంతా ఏమైతుంది అని ప్రశ్నించారు. దేశంలో సంపద లేకుంటే బిక్షం ఎత్తుకుంటే తప్పులేదు. కానీ ఉండి మనం ఎందుకు యాచకులం కావాలని ప్రశ్నించారు.

**ఖమ్మం హెడ్ క్వార్టర్‌లో ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు**

ఖమ్మం హెడ్ క్వార్టర్‌లో ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. నెల రోజుల్లోనే ఇండ్ల స్థలాలు ఇస్తామని తెలిపారు. ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల గురించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్థలం లేకుంటే ప్రభుత్వమే భూమిని సేకరించి జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తుందని ప్రకటించారు. ఫొటో జర్నలిస్టులు, కెమెరా జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు.

**మేజర్ గ్రామ పంచాయతీలకు రూ.10 కోట్లు**

**ఖమ్మంలో ప్రతి గ్రామానికి రూ. 10 లక్షలు: సీఎం కేసీఆర్**

;బీఆర్ఎస్ బహిరంగ సభలో తెలంగాణ సీఎం కేసీఆర్ ఖమ్మంలోని గ్రామ పంచాయతీలకు వరాలు ప్రకటించారు. ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి ప్రతి గ్రామానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించారు.పెద్దతాండ, కల్లూరు, ఏదులాపురం, తల్లాడ, నేలకొండపల్లి 10 వేల జనాభాకు మించి ఉండి.. మేజర్ గ్రామ పంచాయతీలుగా ఉన్న గ్రామాలకు ఒక్కోదానికి రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం మున్సిపాలిటీ అభివృద్ధికి మరొక రూ.50 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలకు మధిర, వైరా, సత్తుపల్లి కి తలా రూ.30 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో మంజూరు చేస్తామని ప్రకటించారు.

# న్యూఢిల్లీలో నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్ ఎన్ పి జి 41వ సెషన్

న్యూఢిల్లీ, జనవరి 19:నెట్ వర్క్ ప్లానింగ్ గ్రూప్ (ఎన్ పీజీ) తన 41వ సమావేశాన్ని న్యూఢిల్లీలో నిర్వహించింది. డిపార్ట్ మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) ప్రత్యేక కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టెలికాం శాఖ, ఎంఓఈఎఫ్ అండ్ సీసీ, రైల్వే, ఎంఓపీఎన్ డబ్ల్యూ, ఎంఓపీఎన్ డబ్ల్యూ, ఎంఓసీఏ, ఎం/ఓ పవర్, నీతి ఆయోగ్, ఎంఓఆర్ టీహెచ్, ఎంవోపీఎన్ జీ సహా కీలక సభ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

నాగపూర్ - విజయవాడ కారిడార్ లో భాగంగా 4 లేన్ యాక్సెస్డ్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవే , గుజరాత్ లోని బరేజాది నందేజ్ నుంచి సనంద్, ఒడిశాలోని బార్బిల్, బర్సువాన్, నయాగ్రాలను కలిపే కొత్త రైలు కనెక్టివిటీ ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. మంచిర్యాల నుంచి విజయవాడకు 306 కిలోమీటర్ల మేర 4 లేన్ ల యాక్సెస్డ్ కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైవేను అనుసంధానం చేయనున్నట్లు

ఎంఓఆర్ టీహెచ్ ఉన్నతాధికారులు తెలిపారు. మెగా ఫుడ్ పార్కులు, ఫిషింగ్ సీఫుడ్ క్లస్టర్లు, ఫార్మా అండ్ మెడికల్ క్లస్టర్లు, సెజ్ లు, టెక్స్ టైల్ క్లస్టర్లు, మూడు రాష్ట్రాల్లోని 27కు పైగా సోషల్ నోడ్ లకు కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. హైవే ప్రతిపాదిత అలైన్ మెంట్ సగటు వేగాన్ని గంటకు 40 కిలోమీటర్ల నుండి 80 కిలోమీటర్లకు పెంచుతుందని, ప్రయాణ సమయాన్ని 17 గంటల నుండి 8 గంటలకు తగ్గిస్తుందని, పూర్తయిన తర్వాత 11.9 కోట్ల ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అంచనా.

బరేజాది నాందేజ్ నుండి సనంద్ రైల్వే ప్రాజెక్టు చర్చల సందర్భంగా, అహ్మదాబాద్ స్టేషన్ పశ్చిమ రైల్వే కారిడార్ లో విరామ్ గాం -సబర్మతి-అహ్మదాబాద్-గెరత్పూర్ సెక్షన్ల మధ్య సరుకు రవాణా కోసం అత్యంత రద్దీగా ఉండే స్టేషన్లలో ఒకటిగా ఉందని ఎన్ పి జీ గుర్తించింది. అందువల్ల మొత్తం నిర్వహణ సామర్థ్యాన్ని సాధించడానికి, 4 వ లైన్ అనుసంధానం నిర్మాణం అవసరమని భావించారు. ఈ 4వ లైన్ లో బరేజాది నందేజ్ నుంచి సనంద్ వరకు రెండు కొత్త స్టేషన్లు ఉంటాయని, అహ్మదాబాద్ సెక్షన్ ను దాటుతూ అన్ని సరుకు రవాణా రైళ్లను ఈ మార్గంలోకి మళ్లిస్తామని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ప్రతిపాదిత అలైన్ మెంట్ లోని ఎకనామిక్ నోడ్ లకు కనెక్టివిటీ దేశంలో ఎక్కువగా ఉత్పత్తి అయ్యే సిమెంట్ ,రసాయనాల సరుకు రవాణాను పెంచడానికి సహాయపడుతుంది.

ప్రతిపాదిత బార్బిల్-బర్సువాన్-నయాగఢ్ రైల్వే లైన్ 181 కిలోమీటర్ల దూరం వరకు ఈ ప్రాంతంలోని ప్రధాన ఇనుప గనులను కలుపుతుందని, తూర్పు భారతదేశంలో ఉక్కు ప్రణాళికలలో వాణిజ్యాన్ని పెంచుతుందని రైల్వే సీనియర్ అధికారులు ఈ సమావేశంలో తెలిపారు. ప్రతిపాదిత అలైన్ మెంట్ లో సుందర్ గఢ్, కియోంఝర్ వంటి ప్రధాన మైనింగ్ ప్రదేశాల సమీపంలో 15 కొత్త స్టేషన్లను నిర్మించనున్నారు. టాటా, ధమ్రా, బొకారో వంటి ప్రధాన రైలు నెట్ వర్క్, విశాఖపట్నం ,పారాదీప్ వంటి తూర్పు ఓడరేవులకు కనెక్టివిటీతో, ఈ ప్రాజెక్టు మొదటి ఐదు సంవత్సరాలలో సుమారు 37% ట్రాఫిక్ పెరుగుతుందని అంచనా.

ఈ మూడు ప్రాజెక్టులను ఎన్ పి జి మదింపు చేసింది. లాస్ట్ మైల్ కనెక్టివిటీని అందించడానికి, సరైన మల్టీమోడల్ లాజిస్టిక్స్ వాటాను సాధించడానికి కొన్ని సూచనలతో వాటి అమలుకు సిఫార్సు చేసింది. ఇందులో ఇంటర్ మోడల్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ సౌకర్యాల కల్పన, రైల్వేలు, రహదారులకు సంబంధించిన ఇతర టెర్మినల్‌ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నాయి.

# వాయు నాణ్యతా పర్యవేక్షణ సిస్టమ్ కోసం సాంకేతికతను సెక్రటరీ, ఎం ఈ ఐ టీ ప్రారంభించారు

న్యూఢిల్లీ, జనవరి 19:సెక్రటరీ, ఎం ఈ ఐ టీ శ్రీ అల్కేష్ కుమార్ శర్మ, ఎం ఈ ఐ టీ ప్రోత్సాహక ప్రాజెక్టుల క్రింద అభివృద్ధి చేసిన వాయు నాణ్యతా పర్యవేక్షణ సిస్టమ్ సాంకేతికతను నిన్న ఇక్కడ ప్రారంభించారు.

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (అ-ఆంఅ), కోల్‌కతా, టెక్స్ మిన్, ఐ ఎస్ ఎం, ధన్‌బాద్‌తో కలిసి 'నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐ సీ టీ అప్లికేషన్స్ ఇన్ అగ్రికల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (ఒఅతీతిఇనిఎఇఐ)' కింద ఒక అవుట్‌డోర్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్‌ను పర్యావరణం యొక్క నిరంతర గాలి నాణ్యత విశ్లేషణ కోసం పీ ఎం 1.0, పీ ఎం 2.5, పీ ఎం 10.0, ఎస్ ఓ 2, ఎన్ ఓ 2, సీ ఓ2, పరిసర ఉష్ణోగ్రత, సాపేక్ష ఆర్ద్రత మొదలైన పారామితులను కలిగి ఉన్న పర్యావరణ కాలుష్య కారకాలను పర్యవేక్షించడానికి అభివృద్ధి చేసింది.

ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ సిస్టమ్ (ఐఎ-ఒఖిఓా ఒ1.0), వివిధ గని మరియు సిమెంట్ పరిశ్రమలలో విస్తరణ కోసం అదే సాంకేతికతను మరింత వాణిజ్యీకరించడం కోసం ఎంచుకున్న పరిశ్రమ జే ఎం ఎన్విరోల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కూడా బదిలీ చేయబడింది. టెక్నాలజీ బదిలీ న్యూ ఢిల్లీలోని ఎం ఈ ఐ టీలో జరిగింది, దీనిలో సీనియర్ డైరెక్టర్ ఓ సెంటర్ హెడ్, సీ - డాక్, కోల్‌కతా మరియు డాక్టర్ దీపా తనేజా, సీ ఈ ఓ, జే ఎం ఎన్విరోల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీ అల్కేష్ కుమార్ శర్మ, కార్యదర్శి, శ్రీ భువనేష్ కుమార్, అదనపు కార్యదర్శి ఎం ఈ ఐ టీ, శ్రీమతి సునీతా వర్మ, గ్రూప్ కోఆర్డినేటర్, ఎం ఈ ఐ టీ, శ్రీ నవీన్ కుమార్ విద్యార్థి, డైరెక్టర్, డాక్టర్ బసంత కుమార్ దాస్, డైరెక్టర్,, శ్రీ దేబాసిస్ మజుందార్, సీనియర్ డైరెక్టర్ ఓ సెంటర్ హెడ్, సీ - డాక్, కోల్‌కతా, శ్రీ ఓం క్రిషన్ సింగ్, సైంటిస్ట్ , ఎం ఈ ఐ టీ, ఇతర పరిశ్రమ భాగస్వాములు, ప్రాజెక్ట్ టీమ్ సభ్యులు మరియు వివిధ వినియోగదారులు మరియు మంత్రిత్వ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇతర గౌరవనీయ ప్రముఖుల సమక్షంలో సంతకం చేశారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలి

**-మియాపూర్ ప్రభుత్వ భూములను బీసీ గురుకుల పాఠశాలకు, బీసీ**

**-కాలేజీ హాస్టళ్లు నిర్మించాలని డిమాండ్**

**-పలు బీసీ సంఘాల డిమాండ్**



హైదరాబాద్ జనవరి 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు, అధికారులు కబ్జా చేస్తున్నారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలనిరాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేసారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల పై నేడు బిసి భవన్ లో - రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షతన బిసి సంఘాల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రమంతా భూకబ్జామయం గా మారింది. ప్రభుత్వమే ? ప్రభుత్వ భూములను వేలం వేసే రియల్ ఎస్టేట్ సంస్థలుగా తయారైంది. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైతే వేలం వేస్తే భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాలకు, ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఒక అంగుళం భూమి కూడామిగలదు. ప్రస్తుతం మియాపూర్ లో 60 ఎకరాల భూమిని తోట చంద్రశేఖర్ అనే ఒక కాంట్రాక్టర్ కు ఎలా ఇస్తారు.అలాగే షేక్పేట్ లోని 32 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ట్రాక్టర్లకు ఎలా ధారాధత్తం చేశారు? 5 సంవత్సరాల క్రితం మియాపూర్ 300 ఎకరాల భూమి కేసు చాడీ చప్పుడు లేదు. ఇట్టి భూములను బీసీ గురుకుల పాఠశాలల నిర్మాణంకు, బీసీ కాలేజీ హాస్టల్ నిర్మాణంకు ఇవ్వాలని బీసీ సంఘాలు ప్రభుత్వంను కోరగా వీటిపై హైకోర్టులో కేసులుయున్నవని, కేసులు తీర్పు రాగానే బీసీ గురుకుల పాఠశాలలకు బీసీ కాలేజీ హాస్టల్లకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ తీర్పు పెండింగ్ లో యుండగానే ప్రైవేట్ భూకబ్జాదారులకు దారదత్తం చేయడంలో యున్న రహస్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశం లో బిసి సేన జాతీయ కాన్వినర్ బర్కే కృష్ణ , ఎస్టి,ఎస్టి,బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. కృష్ణ యాదవ్, బిసి ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ ,బిసి సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కూనూరు నర్సింహా గౌడ్, రాష్ట్ర బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జి.అనంతయ్య పాల్గొన్నారు.

# విద్య & నైపుణ్యాభివృద్ధి రంగాల్లో బలమైన బంధాలతో భారత్-సింగపూర్ సహజ మిత్రదేశాలు - శ్రీ ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ, జనవరి 19:సింగపూర్ హైకమిషన్ ఫస్ట్ సెక్రటరీ శ్రీ అమండా క్వెక్ నేతృత్వంలో వచ్చిన సింగపూర్ నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రతినిధి బృందంతో కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి ఓ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ సమావేశమయ్యారు. ఆవిష్కరణలను అందుబాటులోకి తీసుకురావడం, యువపారిశ్రామికత్వాన్ని ప్రోత్సహించడం, యువతకు అవకాశాలను సృష్టించడంపై దృష్టి సారించేలా విద్యార ంగంలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు.విద్య ఓ నైపుణ్యాభివృద్ధి రంగాల్లో బలమైన బంధాలతో భారత్- సింగపూర్ సహజ మిత్రదేశాలు ఈ సమావేశంలో శ్రీ ప్రధాన్ చెప్పారు. విద్యాసంస్థలు, పరిశ్రమల భాగస్వా మ్యంతో సింగపూర్‌తో మిత్రత్వాన్ని పెంపొందించుకోవడానికి ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

# సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్‌జీఎంఏ ఎయిర్ ఇండియా కళాఖండాల విలువైన సేకరణ 'మహారాజా కలెక్షన్'

న్యూఢిల్లీ, జనవరి 19:నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్ ఆఫ్ మినిస్ట్రి ఆఫ్ కల్చర్‌లో ఎయిర్ ఇండియా కళాఖండాల విలువైన సేకరణ 'మహారాజా కలెక్షన్' ఉంటుంది. ఈరోజు న్యూఢిల్లీలోని ఎన్‌జిఎంఏ ప్రాంగణంలో ఎన్‌జీఎంఓకి కళాఖండాలను అందజేసేందుకు అవగాహన ఒప్పందం కుదిరింది. ఎంఓయూ సంతకాల కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన, ఉక్కు శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా మరియు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎంఓయూపై సంస్కృతిక మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీమతి ముగ్ధా సిన్హా సంతకం చేశారు. కార్యక్రమంలో పౌరవిమానయాన శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ సత్యేంద్ర కుమార్ మిశ్రా; ఎన్‌జిఎంఏ డైరెక్టర్ శ్రీమతి టెంసునారో త్రిపాఠి, ఎయిర్ ఇండియా అసెట్ హోల్డింగ్ లిమిటెడ్ (ఏఐఏహెచ్ఎల్) సిఎండి శ్రీ విక్రమ్ దేవ్ దత్ మరియు ఎయిర్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధి ఎంఎస్ కల్పనా రావు, పౌర విమానయాన శాఖ కార్యదర్శి శ్రీ రాజీవ్ బన్సాల్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర పౌరవిమానయాన, ఉక్కు శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా మాటాడుతూ.. ఆధ్యాత్మిక సౌరభం, నైతిక విలువలతో కూడిన ఐదువేల సంవత్సరాల పురాతన చరిత్ర భారతదేశానికి ఉందన్నారు. భారతదేశం ఆర్థిక శక్తిగా మారడమే కాకుండా ప్రపంచ వేదికపై సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కూడా ప్రధాన మంత్రి నొక్కిచెబుతున్నారని అన్నారు.

ఎయిర్ ఇండియాకు చెందిన కళాకారులు మరియు కళా సేకరణలు భారతీయ సంస్కృతిపై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆర్ట్ సేకరణలో జతిన్ దాస్, అంజలి ఎలా మీనన్, ఎంఎఫ్ హుస్సేన్ మరియు రాధాజీ వంటి ప్రముఖ కళాకారుల చిత్రాలు ఉన్నాయి. కళాఖండాల ప్రదర్శన కేవలం ఢిల్లీకి మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా అలాగే దేశంలోని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లాలని తద్వారా భారతీయ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని మరియు వైభవాన్ని ప్రదర్శించాలని శ్రీ సింధియా సూచించారు.

ఈ రంగంలో ఎయిర్ ఇండియా తనదైన రీతిలో అగ్రగామిగా నిలుస్తోందని మంత్రి అన్నారు. భారతదేశ సామర్థ్యాలను ప్రదర్శిస్తూ ఆకాశంలో భారతీయ జెండాను ఎగురవేయడమే కాకుండా భారతీయ వారసత్వం మరియు సంస్కృతికి అంబాసిడర్‌గా కూడా పనిచేశారని తెలిపారు. జేఆర్‌డి టాటా తన ముందుచూపుతో మరియు మార్గదర్శకుడిగా ఉన్నందుకు ఆయన ప్రశంసించారు. ఎన్‌జీఎంఏకు అందజేస్తున్న షోపీస్‌లలో ఆధునిక కళాఖండాలు మాత్రమే కాకుండా అనేక రకాలైన చేనేత, శిల్పాలు, ఇతర కళాఖండాలు ఉన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ..చారిత్రాత్మక ఎమ్ఓయు ద్వారా 1953 నుండి ఎయిరిండియా యొక్క అమూల్యమైన కళాఖండాల సేకరణను సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్‌జిఎంఏకి బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. పెయింటింగ్స్, ఆర్ట్‌వర్క్‌లు ఇప్పుడు వాటి సరైన స్థానాన్ని పొందుతాయన్నారు. అంటే నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్స్ అని తెలిపారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృక్కోణంలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తన సంస్కృతిని పరిరక్షించడానికి మరియు ప్రజల ముందుకు తీసుకురావడానికి మరియు యువతతో అనుబంధాన్ని ఏర్పరచుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తోందని శ్రీ కిషన్ రెడ్డి వివరించారు. ప్రధాన మంత్రి 'వికాస్ భీ విరాసత్ భీ' విజన్ ప్రకారం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిరంతరం పనిచేస్తోందని ఆయన అన్నారు. ఎయిరిండియా మరియు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ విలువైన కళాఖండాలను సంరక్షించడానికి మరియు రక్షించడానికి కృషి చేశాయి..కాబట్టి ఈ కళాకృతులను రాబోయే తరాలకు భద్రపరుస్తామని తాను హామీ ఇస్తున్నానని మంత్రి పునరుద్ఘాటించారు. త్వరలో విడుదల కానున్న షెడ్యూల్‌లో ఈ సేకరణను కళాభిమానుల ముందు ప్రదర్శిస్తామని కూడా ఆయన

వెల్లడించారు. ఇది వినూత్న డిజిటల్ ఇంటర్‌ఫేస్‌ల ద్వారా విదేశాల్లోని ప్రేక్షకులకు కూడా తెరవబడుతుందని తెలిపారు. ఎన్‌జీఎంఏకు చెందిన కళా నిధికి విలువైన సహకారం అందించిన పౌర విమానాయానశాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎనభై ఏళ్లపాటు వాణిజ్య విమానయాన సంస్థగా కార్యకలాపాలు సాగిస్తున్న ఎయిర్ ఇండియా విస్తృత ప్రయాణంలో పెయింటింగ్‌లు, శిల్పాలు, చెక్కతో చేసిన కళాకృతులు, గాజు పెయింటింగ్‌లు, అలంకార వస్తువులు, వస్త్ర కళ, ఛాయాచిత్రాలతో కూడిన భారీ సంఖ్యలో విలువైన కళాఖండాలను కొనుగోలు చేయడంతో పాటు సేకరించింది. ఈ కళా వస్తువులు ఎన్‌జిఎంఏ వద్ద సేకరణలో భాగంగా ఉంటాయి.

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అమూల్యమైన సేకరణను కొనుగోలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం మరియు ముంబైలోని నారిమన్ పాయింట్‌లోని ఎయిర్ ఇండియా బిల్డింగ్ నుండి సేకరణను నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్‌కు బదిలీ చేయాలనే నిర్ణయం చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఎయిర్ ఇండియా కలెక్షన్‌లో ఆధునిక మరియు సమకాలీన కళాకృతులు ఉన్నాయి. వాటిలో బి ప్రభ, శంకర్ పల్సికర్, లక్ష్మణ్ పాయ్, వాసుదేవ్ గైతోండే, ఎమ్ ఎఫ్ హుస్సేన్, ఎస్ హెచ్ రజా, కె హెచ్ అరా మరియు ఇతర ప్రోగ్రెసివ్ ఆర్ట్ మూవ్‌మెంట్ వ్యవస్థాపకుల కళాకృతులు ఉన్నాయి. మార్గదర్శక కళాకారుడు హరి అంబదాస్ గాడే కలెక్షన్ కూడా ఇందులో ఉంది. అంజోలీ ఎలా మీనన్ మరియు జతిన్ దాస్ వంటి లివింగ్ లెజెండ్‌ల ఆర్ట్స్ ఆఫ్ ఆర్ట్స్ ఎన్‌జిఎంఏ సేకరణను మరింత మెరుగుపరుస్తుంది.

ఎన్‌జిఎంఏ 1850 నుండి కళాఖండాలను సంపాదించి భద్రపరిచింది. ఎన్‌జిఎంఏ కళా సేకరణ విస్తారమైనది మరియు పరిశీలనాత్మకమైనది. అందులోని 18,000 రచనలు (సుమారుగా) వర్తమానానికి నివాళులు అర్పించినప్పటికీ గొప్ప మరియు అద్భుతమైన గతానికి సాక్ష్యమిస్తున్నాయి. దీని సంపద ఆధునికవాద జోక్యాలు మరియు ఏయు కౌరంట్ సమకాలీన వ్యక్తీకరణల వరకు విస్తరించింది.

# పేదల కళ్లలో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యం : సంగారెడ్డి కలెక్టర్ శరత్



సంగారెడ్డి, జనవరి 19 (నేటినిజం ప్రతినిధి): పేదల కళ్ళల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ శరత్ అన్నారు. గురువారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శరత, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్, పురపాలక సంఘం చైర్ పర్సన పిల్లోడి జయమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర శరత్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల కండ్లల్లో చీకటిని తొలగించేందుకే కంటి వెలుగును ప్రారంభించారని, అర్హులైన ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ మాటాడుతూ.. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల సంక్షేమం కోసం గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్న ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రాష్ట్ర పేద ప్రజల కళ్ళల్లో వెలుగు నింపేందుకే రెండో విడతగా కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. రాష్ట్రసంక్షేమ పథకాలను దేశంలో ప్రవేశ పెట్టేందుకు కోసమే బీఆర్ఎస్ పార్టీని పెట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఖమ్మంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రులు సంక్షేమ పథకాలను మెచ్చు కోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారం దరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# విచారణలు జరిపి, పిటిషన్లను పరిష్కరించిన ఎన్‌సిఎం (జాతీయ మైనారిటీల కమిషన్)

న్యూఢిల్లీ, జనవరి 19:కేవలం గత నెలలోనే నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్‌కు (జాతీయ మైనారిటీల కమిషన్) 168 అందగా, అందులో 73 సమస్యలను పరిష్కరించారు. మొగిలిన 95 కేసులలో చర్యలను ప్రారంభించి, నివేదికలను కోరారు. మొత్తం సంవత్సరంలో, 1,895 పిటిషన్లు అందుకోగా అందులో 1, 422ని ఎన్‌సిఎం పరిష్కరించింది.

జాతీయ మైనారిటీల కమిషన్ 1.12.2022 నుంచి 17.1. 2023 వరకు మొత్తం 15 విచారణలను జరిపి, సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించవలసింది సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలను జారీ చేసింది. మొత్తం ఏడాదిలో కమిషన్‌లో 40 విచారణలు నిర్వహించారు.

